## స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకోవాలి

- ఎన్నికల పరిశీలకుడు సంజయ్‌కుమార్ మిశ్రా

మహబూబ్‌నగర్, నవంబర్ 21 : ప్రశాంతమైన వాతావరణంలో స్వేచ్ఛగా ప్రతి ఓటరు ఓటు హక్కును వినియోగించుకునేలా ఎన్నికలను నిర్వహించాలని ఎన్నికల సాధారణ పరిశీలకుడు సంజయ్‌కుమార్ మిశ్రా అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సెక్టోరల్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలలో సెక్టోరల్ అధికారులది కీలకపాత్ర ఉంటుందని, ముఖ్యంగా పోలింగ్‌కు ముందు రోజు, పోలింగ్ రోజున పూర్తి అప్రమత్తంగా ఉండి ఎలాంటి ఇబ్బందులు రాకుండా విధులు నిర్వహించాలన్నారు. ఈవీఎంలు పూర్తిగా సెక్టోరల్ అధికారుల భద్రతలోనే ఉంటాయని, ఎక్కడైనా ఈవీఎంలకు సమస్య వచ్చినప్పుడు తక్షణమే వాటిని మార్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఎదైనా టెండర్ ఓటు, చాలెంజ్ ఓటు తదితర సమస్యలు తలెత్తినప్పుడు ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు సూచన ఇచ్చే విధంగా అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో వ్యయ పరిశీలకుడు డాక్టర్ కుందన్‌యాదవ్, కలెక్టర్ రవినాయక్, అదనపు ఎస్పీ రాములు తదితరులు ఉన్నారు.

### ప్రతి చిన్న విషయాన్ని గమనించాలి

ఎన్నికల ప్రక్రియలో భాగంగా విధులు నిర్వహిస్తున్న ప్రతి అధికారి జాగ్రత్తగా ఎన్నికల నియమనిబంధనలు పాటించాలని ఎన్నికల సాధారణ పరిశీలకుడు సంజయ్‌కుమార్ మిశ్రా అన్నారు. మంగళవారం దేవరకద్ర నియోజకవర్గానికి సంబంధించిన అధికారులకు జిల్లా కేంద్రంలోని బాలికల జూనియర్ కళాశాలలో, మహబూబ్‌నగర్ నియోజకవర్గానికి సంబంధించి ఎంవీఎస్ కళాశాలలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాలకు హాజరై పలు సూచనలు, సలహాలు అందించారు. కార్యక్రమంలో దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నటరాజ్, ఏఆర్‌వో ఉన్నారు.

### ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలి

ఇంటి దగ్గరే ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్‌లకు సంబంధించిన పలు అంశాలపై ఎప్పకప్పుడు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి వీసీ ద్వారా జిల్లా ఎన్నికల ఏర్పాట్లపై కలెక్టర్, సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఇప్పటి వరకే తెలియజేసిన ప్రకారం మాడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు పక్కాగా చేయాలని సూచించారు. ఓటర్లకు ఎలాంటి సందేహాలు ఉన్న తక్షణమే పరిష్కారించాలని, కౌంటింగ్‌తోపాటు పలు అంశాలపై ప్రత్యేకమైన సలహాలు, సూచనలు అందించాలని తెలిపారు. ఈవీఎంల కమిషనింగ్, బ్యాలెట్ పేపర్ల ముద్రణతోపాటు పలు అంశాలపై సమీక్షించారు. కార్యక్రమంలో కలెక్టర్ రవినాయక్, రిటర్నింగ్ అధికారులు అనీల్‌కుమార్, మోహన్‌రావు, నటరాజ్, డీఆర్‌వో కేవీవీ రవికుమార్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను తరిమికొడుదాం

- రైతు సంక్షేమానికి పాటుపడుతున్న సీఎం కేసీఆర్‌కు అండగా ఉండాలి
- ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

కొత్తకోట, నవంబర్ 21: స్వతంత్ర్యం వచ్చిన నాటి నుంచి రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ ఎలాంటి అభివృద్ధి చేయకుండా మరోసారి అవకాశం ఇవ్వాలంటూ ప్రజల మధ్యకు వస్తున్నదని అలాంటి పార్టీని తరమికొట్టాలని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మిరాస్‌పల్లి, నాటవెల్లి, నాటవెల్లి పెద్ద తండా, రామకృష్ణాపురంలో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో కరువు వల్ల పాలమూరు జిల్లా వాసులు వలసలు వెళ్లే వారని, తెలంగాణ వచ్చాక సీఎం కేసీఆర్ కృషితో పుష్కలంగా నీళ్లు ఉండడమే కాకుండా పంటలు సమృద్ధిగా పండుతున్నాయన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని, అలాంటి ప్రభుత్వానికి మీ అండదండలు ఉండాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మూడు గంటల విద్యుత్‌తో రైతుల కష్టాలు మొదలవుతాయన్నారు. మాయ మాటలు చెప్పే కాంగ్రెస్‌కు తగిన బద్ధి చెప్పి కారుగుర్తుకు ఓటేసి బీఆర్ఎస్‌కు మరోసారి పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ వామన్ గౌడ్, ఎంపీపీ గుంతమౌనిక, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్షుడు కొండారెడ్డి, నాయకులు భీంరెడ్డి, లావణ్య, దేవి లక్ష్మణ్ నాయక్, నగేశ్, యుగేందర్ రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, జీవన్‌గౌడ్, నిర్మాలారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మిరాసిపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

### అభివృద్ధికి ఆకర్షితులై..

మూసాపేట(అడ్డాకుల), నవంబర్ 21 : బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన వివిధ పార్టీల నాయకులు రాజేందర్, రాజేశ్వర్ రెడ్డి, వడ్ల శివ, రవి, సాయికుమార్‌తదితరులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అంతకుముందు కౌకుంట్ల మండల కేంద్రానికి చెందిన వివిధ పార్టీల నాయకులు అడ్డాకుల మండలం తిమ్మాయిపల్లి తండాకు వచ్చి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే ఆల గులాబీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో షేక్ అబ్దుల్ జంగీర్ పాషా, నం ద్యాల ఖాధర్ పాషా, డాక్టర్ నిషర్, డాక్టర్ చాంద్ పాషా, తయార్ ఫాషా, ఖరీమ్, హస్సన్, బాలవర్ధన్, తిరుపతి, గొల్ల శాంతి, సలామ్, షబ్బీర్ అలీ తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యే ఆల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కౌకుంట్ల నాయకులు

## బీఆర్ఎస్‌తోనే ముదిరాజ్‌ల అభివృద్ధి

- జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్

దేవరకద్ర, నవంబర్ 21: బీఆర్ఎస్‌తోనే ముదిరాజుల అభివృద్ధి సాధ్యమని జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ అన్నారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రంలో దేవరకద్ర, చిన్నచింతకుంట, భూత్పూర్, అడ్డాకుల, కౌకుంట్ల మండలాలకు చెందిన ముదిరాజ్ సంఘం ముఖ్యనాయకులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఉమ్మాడి రాష్ట్రంలో ముదిరాజ్‌లను రాజకీయ పార్టీల నాయకులు కేవలం ఓటు బ్యాంకుగా చూసేవారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాడిన తర్వాత ముదిరాజ్‌ల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. ముదిరాజ్‌లకు ఉచితంగా చేప పిల్లల పంపిణీతో పాటు వాటిని విక్రయించి జీవనోపాధి పొందేందుకు వాహనాలు అందించారన్నారు. కాంగ్రెస్ నాయకులు చెప్పే కల్లబొల్లి మాటలు, వారు చేసే మోసలను ప్రజలకు వివారించాలన్నారు. ముదిరాజ్‌లు కలిసి కట్టుగా బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను,ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డిను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కాటం ప్రదీప్‌కుమార్ గౌడ్, మత్స్యకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు విజయ వెంకటేశ్, సహకార సంఘం అధ్యక్షుడు డోకూర్ నరేందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జెట్టి నర్సింహరెడ్డి, నాయకులు శ్రీకాంత్‌యాదవ్, స్వామి,కుర్వ రాందాస్, కొండశ్రీనివాస్ రెడ్డి, ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### 27న ముదిరాజ్ సంఘం ఆత్మీయ సమ్మేళనం

దేవరకద్ర నియోజకవర్గంలోని ముదిరాజ్ సంఘం నాయకులతో ఈనెల 27న నియోజకవర్గ కేంద్రంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ తెలిపారు. సమ్మేళనానికి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి ముదిరాజ్ సంఘం నాయకులు కుటుంబ సమేతంగా పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

### బీఆర్ఎస్‌కు అండగా ఉండాలి

కొత్తకోట, నవంబర్ 21: బీఆర్ఎస్ ప్రభుత్వానికి ముదిరాజ్‌లు అండగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ అన్నారు. మంగళవారం కొత్తకోట పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌లు ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారని, వారికి తెలంగాణ ప్రభుత్వం అండదండలు ఉంటాయన్నారు. సమావేశంలో జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, సత్యనారాయణ, ఎంపీపీ గుంతమౌనిక, బాలరాజు, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, బాల్‌నారాయణ, రంగస్వామి, బాలకృష్ణ, నాగరాజు, రంగస్వామి, గోవర్ధన్, భాస్కర్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మొద్దు

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), నవంబర్ 21: కాంగ్రెస్ పార్టీ మాటలను ప్రజలు నమ్మవద్దని సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు శివరాజు అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సోమవారం ఎన్నికల ప్రచా రంలో భాగంగా ఇస్రంపల్లి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం నిర్వహించి, 12 మంది కార్యకర్తలకు కండువా వేసి బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు చెప్పుకుంటున్నారన్నారు. వారంతా కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తులేనని, వారికి బీఆర్ఎస్ సభ్యత్వం లేదన్నారు. ఇస్రంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్తలు ఎవ్వరూ కాంగ్రెస్‌లో చేరలేదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కృషితో గ్రామం ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. బీఆర్ ఎస్ పార్టీపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉందన్నారు. వారంతా కారుగుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తారన్నారు.

## బీఆర్ఎస్‌తోనే సంక్షేమం, అభివృద్ధి

- ఎమ్మెల్యే ఆల సతీమణి మంజుల

మూసాపేట, నవంబర్ 21: బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సతీమణి ఆల మంజుల అన్నారు. మంగళవారం ఆమె మండల కేంద్రంతోపాటు చక్రాపూర్ గ్రామంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ కారుగుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని మరోసారి గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న ఆల మంజుల

### హ్యాట్రిక్ విజయం ఖాయం

మదనాపురం, నవంబర్ 21 ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి హ్యాట్రిక్ విజయం సాధిస్తారని బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు రాములు అన్నారు. మంగళవారం మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు గడపగడపకు బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను వివరించి కారుగుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్‌నారాయణ, బీఆర్ఎస్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జయంతి, ఎంపీపీ పద్మావతి, మండల అధ్యక్షురాలు అనురాధ, మహిళా సామఖ్య మాజీ అధ్యక్షురాలు అర్చన, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

### ఇంటింటా ప్రచారం

కొత్తకోట, నవంబర్21: ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గెలుపు కోసం మండలంతో పాటు పట్టణంలోని వివిధ వార్డుల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, ఎంపీపీ గుంతమౌనిక, కౌన్సిలర్లు కొండారెడ్డి, రాములు యాదవ్, పద్మ, సంధ్య, తిరుపతయ్య, రామ్మోహన్‌రెడ్డి, ఖాజమైనుద్దిన్, నాగన్నసాగర్, యాదయ్య సాగర్, బాలకృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, గంగాధర్‌శెట్టి, సంధ్యశ్రీను, వెంకటన్నగౌడ్, రాములుయాదవ్, శివకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### భూత్పూర్‌లో..

భూత్పూర్, నవంబర్21: ఎమ్మెల్యేగా ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ కోరారు. మంగళవారం మండలంలోని కరివెన గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ కదిరె అశోక్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు నర్సింహాగౌడ్, ముడా డైరెక్టర్లు చంద్రశేఖర్‌గౌడ్, సాయిలు, మాజీ సర్పంచులు సత్తూర్ నారాయణగౌడ్, మనెమోని సత్యనారాయణ, మండల నాయకులు మురళీధర్‌గౌడ్, వెంకట్రాములు, యాదిరెడ్డి, మాధవరెడ్డి, బోరింగ్ నర్సిములు, గడ్డం రాములు, మల్లయ్య, సత్యం తదితరులు పాల్గొన్నారు.